**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.01.2019.**

## మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.414/2011 సెక్షన్ 506, 509 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడుకు చెందిన కొప్పాకుల వెంకట్రావు(34)లపై ది.02.01.2019న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నెల రోజుల పాటు జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నం, మూలపాడుకు చెందిన చెలమాల శిరీష అను మహిళకు మరియు పై నిందితుడు అయిన వెంకట్రావుకు ఆస్థికి సంబందించిన గొడవలు ఉండగా వాటిపై కోర్టులో విచారణ జరుగుతుండగా వాటిని మనసులో పెట్టుకుని పై నిందితుడు ప్రతి రోజు మధ్యం త్రాగి వచ్చి శిరీషను కేసులు విత్‌డ్రా చేసుకోమని దుర్భాషలు ఆడి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి చంపుతాను అని బెదిరించడం జరిగింది.

ఈ నేపథ్యంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ డి.కె.ఎన్.మోహన రెడ్డి గారు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడుకు చెందిన కొప్పాకుల వెంకట్రావు(34)ను ది.09.11.2011న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులకు సంబంధించి నిందితుడైన విజయవాడ, ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడుకు చెందిన కొప్పాకుల వెంకట్రావ్ను(34)లు న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.02.01.19న నిందితునకు నెల రోజుల పాటు జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---